
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | బుధవారం 4 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# మంత్రులు దూకుడు పెంచాలి







- జనంతో మమేకం కావాలి
- ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారు
- ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారు
- ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు
- మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలి
- ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలి
- మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదు
- గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతాం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు. మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ - మిగతా 3లో



## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ ఎవరో రాష్ట్రమంతా తెలుసు

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది
- వెన్నుపోటు దినం నిర్వహించిన వైసీపీ
- వెన్నుపోటు పదానికి జగనే పేటెంట్ రైట్స్ తీసుకున్నారని షర్మిల ఎద్దేవా
- ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, ఆయన కూడా వెన్నుపోటుదారుడే

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి**

వెన్నుపోటు అనే పదానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్.... ఆ పదానికి పేటెంట్ హక్కులు కూడా ఆయనకే దక్కుతాయి” అంటూ ఏపీ కాంగ్రెస్ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ఇవాళ వైసీపీ వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడంపై షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. వైసీపీ నిర్వహించే ‘వెన్నుపోటు దినం’ కార్యక్రమానికి ఎలాంటి అర్థం లేదని, రక్త సంబంధాన్ని అడ్డుపెట్టుకొని అవసరాలకు, పాదయాత్రలకు వాడుకొని - మిగతా 3లో

# చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా వెన్నుపోటు ఖాయం



- సంక్షేమ పథకాలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్
- వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు
- వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఏడాదిగా అరాచక పాలన
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి
- అనంతలో హెూరెత్తిన ‘వెన్నుపోటు దినం’ నిరసన
- కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ
- కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేత

# ఆర్డిటి కోసం కదం తొక్కిన జనం



- ఆర్డిటిని కాపాడుకుంటాం అండగా ఉంటాం
- తలారి రంగయ్య ఆధ్వర్యంలో సేవ్ ఆర్డిటి పేరుతో పాదయాత్ర ప్రారంభం
- పోలీసులు అడ్డుకున్న ఆగని పాదయాత్ర భారీగా హాజరైన జనం

Vicente Ferrer Rural Development Trust



**అంకుశం ప్రతినిధి కళ్యాణ్ దుర్గం జూన్ 4**

రాష్ట్రంలో అత్యంత వెనుకబడ్డ అనంతపురం జిల్లాలో గత 55 సంవత్సరాలుగా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటి విద్యా వైద్య క్రీడలు ఇతర రంగాల అభివృద్ధి కోసం ఆర్డిటి సంస్థ చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించి ఆర్డిటి కోసం చేస్తున్న పోరాటంలో భాగస్వాములు కావాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య పిలుపునిచ్చారు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఆర్డిటి కోసం జరుగుతున్న పాదయాత్రను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు అయినప్పటికీ జనం తండోపతండాలుగా తరలివచ్చి తలా రంగయ్య పాదయాత్రకు మద్దతు తెలిపారు అనంతపురం జిల్లాలోని ప్రతిపక్ష వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షుడు ఇతర శ్రేణులు అన్ని వర్గాల నాయకులు భారీగా తరలివచ్చారు కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రాహ్మణపల్లి తాండా (గొంచి తాండా) గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య ఆధ్వర్యంలో - మిగతా 2లో


# చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా వెన్నుపోటు ఖాయం






**అంకుశం ప్రతినిధిఅనంతపురం, జూన్ 4 :** ఎన్నికలకు ముందు అలవికాని హామీలతో ప్రజలను నమ్మించిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక వారిని నట్టేట ముంచారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చి ఏడాది అవుతున్నా ఒక్క పథకాన్నీ అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యాలను ఎండగడుతూ బుధవారం అనంతపురంలో 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ నిర్వహించారు. ముందుగా పాతూరులోని తాడిపత్రి బస్టాండ్‌లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి అనంతతో పాటు వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత చెన్నకేశవస్వామి దేవాలయం నుంచి పవర్ ఆఫీస్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా చంద్రబాబు వెన్నుపోటు రాజీయాలను గుర్తు చేస్తూ వైసీపీ శ్రేణులు కదంతొక్కాయి. బాబు ష్యూరిటీ ఇస్తే మోసం గ్యారంటీ అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. కలెక్టరేట్ వద్దకు చేరుకున్నాక నాయకులు ప్రసంగించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైంది. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారు. ఏడాది గడిచినా ఒక్క హామీ అమలు చేసిన పాపానపోలేదు. ఎన్నికలకు ముందు రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం పేరుతో రూ.15 వేలు అందిస్తామన్నారు. మహిళలకు ప్రతి నెలా రూ.1500.. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు నిరుద్యోగ భృతి అన్నారు. కానీ ఏడాదిగా చంద్రబాబు అందరినీ నిలువునా మోసం చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం చేతకాక ప్రజలను తప్పుదోవ పట్టించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. చివరకు హత్యలకు కూడా వెనుకాడడం లేదు. ప్రతిపక్ష నాయకులు, వారి కుటుంబ సభ్యులపై కేసులు పెట్టే దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయి. తమకు ప్రజలు ఏకపక్ష విజయం అందించారని చెప్పుకుంటూ కూటమి పార్టీల నాయకులు ఏడాది గడిపేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేవలం అధికారం కోసం పనిచేసే పార్టీ కాదు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మాకు ప్రజల సంక్షేమమే లక్ష్యం. వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. కానీ నేడు ఆ పరిస్థితులు లేవు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా వెన్నుపోటు పొడవడం ఖాయం. పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు.. చివరకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కూడా వెన్నుపోటు పొడుస్తున్నారు. 2014లో కూడా డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మహిళలను నమ్మించారు. రైతులకు రుణాలు మాఫీ చేస్తానన్నారు. చివరకు అధికారంలోకి రాగానే వారికి వెన్నుపోటు పొడిచారు. 2024లోనూ అదే పరిస్థితి. వైఎస్ జగన్ కంటే ఎక్కువ సంక్షేమ పథకాలను అమలు చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు.. ఏడాదిగా దుష్టపాలన సాగిస్తున్నారు. వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని అరాచక పాలన చేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు ప్రజాస్వామ్య పద్ధతిలో వారి నియోజకవర్గాల్లో పని చేసుకునే పరిస్థితులు లేవు. టీడీపీ నాయకులకు జీహుజూర్ అనే అధికారులు జిల్లాలో ఉన్నారు. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ లేవు. లా అండ్ ఆర్డర్‌ను సక్రమంగా అమలు చేయడం లేదు. వైసీపీ నాయకులను గృహ నిర్బంధాలు చేయిస్తున్నారు. త్వరలో మిమ్మల్ని కూడా గృహ నిర్బంధం చేసే పరిస్థితులు వస్తాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరిగేలా కూటమి ప్రభుత్వం మెడలు వంచుతాం" అని అనంత తెలిపారు. వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది అవుతున్నా సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటీ అమలు చేయలేదన్నారు. సంపద సృష్టి జరిగితే పథకాలు ఇస్తామనడం దారుణమన్నారు. అమరావతితో కొన్ని బిల్డింగులు కట్టడం అభివృద్ధి కాదని, గ్రామగ్రామాన అది కనిపించాలని తెలిపారు. జగన్ హయాంలో విద్యావ్యవస్థ ఓ వెలుగు వెలిగితే నేడు నిర్వీర్యం అవుతోందని మండిపడ్డారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి శ్రీనివాస్ జిల్లాపరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మమేయర్ వసీం డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి రమేష్ గౌడ్ స్రవంతి శ్రీదేవి రిజ్వాన్ పెద్ద ఎత్తున కార్పొరేటర్లు అనుబంధ సంస్థల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు

# బెజవాడలో భారంగా అద్దెలు



**విజయవాడ :** అభివృద్ధి ఉండదు.. ఉద్యోగాలు, ఉపాధి మార్గాలు పెద్దగా ఉండవు...హైదరాబాద్ స్థాయి నగరం కూడా కాకున్నావిజయవాడ నగరంలో అద్దెలు మాత్రం ఆకాశాన్ని అంటుతాయి. గత పదేళ్లలో నగరంలో చెప్పుకోదగ్గ మార్పులేమి జరగక పోయినా అద్దెల భారం మాత్రం ఏటేటా పెరుగుతూనే ఉంది.ఏపీలో మిగిలిన నగరాలతో పోలిస్తే విజయవాడలో అద్దెల భారం అధికంగా ఉంటుంది. దీనికి 2015లో హైదరాబాద్ నుంచి పాలనా వ్యవహారాలను ఏపీకి తరలించాలనే నిర్ణయంతో విజయవాడలో అద్దెల భారం మొదలైంది. అన్ని ప్రభుత్వ శాఖలు, హెచ్‌ఓడీల నుంచి వేల సంఖ్యలో ఉద్యోగులు విజయవాడకు తరలి వచ్చారు. కుటుంబాలను వదిలి రాలేని వారికి ఇప్పటికీ ప్రభుత్వమే గెస్ట్ హౌస్ సదుపాయాలను కల్పించి మరీ పని చేయించుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రభుత్వమే హెచ్‌ఆర్ఏ చెల్లిస్తోంది. వారి హోదా, ఉద్యోగాన్ని బట్టి అద్దె చెల్లింపు ఉంటోంది. ఆలిండియా సర్వీస్ అధికారులకు ప్రతి నెల రూ.40వేలకు పైగా అద్దె చెల్లిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు క్యాడర్‌ను బట్టి సగటున రూ.10వేల నుంచి రూ.30వేల వరకు నివాస సదుపాయం కోసం ప్రభుత్వం నుంచి భత్యం లభిస్తుంది.రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ పరిసర ప్రాంతాల్లో రాజధాని ఏర్పాటు అవుతుందనే ప్రచారంతో రియల్ ఎస్టేట్ పెద్ద ఎత్తున నడిచింది. 2014లో విజయవాడకు అవతలి వైపు కృష్ణా తీరంలో అమరావతిని ప్రకటించారు. 2015 జూన్‌లో ఉద్యోగులు అమరావతికి తరలించాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. 2016 జూన్ నుంచి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు మొదలైంది.హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ఉద్యోగుల కుటంబాలు తరలి రావడంతో ఓ దశలో విజయవాడలో నివాస గృహాలకు కొరత కూడా ఏర్పడింది. స్కూళ్లు, కాలేజీలకు అనువైన ప్రాంతాల్లో నివాస ప్రాంతాల్లో అద్దెలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంతో సమానంతో అలవెన్సులను చెల్లించడానికి సుముఖత వ్యక్తం చేయడంతో ఇంటి అద్దెలు పెరిగిపోయాయి. టూ బెడ్ రూమ్ ఫ్లాట్ అద్దెను కనీసం రూ.18-20వేలుగా నిర్ణయించేశారు. 3 బెడ్ రూమ్ అయితే రూ.30వేలుగా నిర్ణయించారు. ఇంట్లో ఏసీలు, ఫ్యాన్లు, చిమ్నీలు, ఇంటీరియర్ బాగున్న ఫ్లాట్లకు రూ.35-40వేలకు తక్కువగా లభించేవి కాదు. ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే హెచ్‌ఆర్ఏ చెల్లిస్తుండటంతో వారిపై ఈ భారం లేదు. ప్రభుత్వ ఉద్యోగులను దృష్టిలో ఉంచుకుని పెంచిన అద్దెలతో మిగిలిన వారికి శాపంగా మారింది.ఇంటి అద్దెల భారం ప్రధానంగా వేతనాలపై ఆధారపడిన మధ్య తరగతిపైనే పడింది. గత పదేళ్లలో అద్దెల భారం పెరుగుతున్న విషయాన్ని ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోలేదు. విజయవాడలో ఐటీ ఆధారిత పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్ ద్వారా లభించే ఉపాధి అవకాశాలు ఉండవు.2019లో రాజధాని నిర్మాణ పనులు నిలిచి పోవడంతో అమరావతి నిర్మాణ పనుల కోసం వచ్చిన ఇంజనీర్లు, కన్సల్టెంట్లు స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఓ దశలో అద్దెల్ని తగ్గించుకోవాల్సి వచ్చింది. కోవిడ్ మొదటి దశలో చాలా మంది స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఇది కూడా విజయవాడ పరిసర ప్రాంతాల్లో నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం చూపింది.కోవిడ్‌లో చాలా మంది వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం రావడంతో అద్దెలను కొంత మేరకు తగ్గించినా అవి మెల్లగా మునుపటి స్థితికి చేరుకున్నాయి. ప్రస్తుతం మళ్లీ అమరావతి పనులు ప్రారంభం కావడంతో విజయవాడతో పాటు తాడేపల్లిలో కళ్లు చెదిరేలా అద్దెలు వసూలు చేస్తున్నారు. కొత్త ఫ్లాట్లకు కనీసం రూ.25వేలు తగ్గకుండా రెంట్ వసూలు చేస్తున్నారు.ప్రైవేట్ రంగంలో పనిచేసే వారు కనీసం నెలకు రూ. లక్ష రుపాయల వేతనం ఉంటే తప్ప అద్దెల భారాన్ని మోయలేని పరిస్థితి విజయవాడలో ఉంది.ఏపీలో ప్రధానంగా గత ఐదేళ్లలో నిర్మాణ పనులు పూర్తైన భవనాల విషయంలో అంచనాలకు మించి వ్యయాన్ని భరించాల్సి వచ్చినందునే అద్దెలు పెంచాల్సి వచ్చిందని బిల్డర్లు చెబుతున్నారు. 2020-22 మధ్య కాలంలో 30టన్నుల ఇసుక ఖరీదు రూ.50వేల వరకు ఉండేదని, భవన నిర్మాణంలో వినియోగించే స్టీల్, సిమెంట్, శానిటరీ, ఇంటీరియర్ వంటి వాటి ధరల్లో అంచనాలకు వాస్తవానికి మధ్య 35-40శాతం తేడాలు వచ్చాయని చెబుతున్నారు.పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కూడా వచ్చే పరిస్థితులు లేనందునే చాలా చోట్ల అద్దెలకు ఇస్తున్నట్టు బిల్డర్లు వివరించారు. చిన్న, మధ్య తరహా బిల్డర్లు ధరల భారం వల్ల తీవ్రంగా నష్టపోయారని, అద్దెల పెరుగుదలకు ఇది కూడా కారణమని విజయవాడకు చెందిన బిల్డర్ రాజేంద్ర వివరించారు.విజయవాడ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చిత వాతావరణంతో ఫ్లాట్ల అమ్మకాలు కూడా వేగంగా జరగడం లేదు. ఉద్యోగులు, ఉన్నత ఆదాయ వర్గాల్లో విజయవాడలో రియల్ ఎస్టేట్ మీద పెట్టుబడులు పెట్టడంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. రాజకీయంగా ఎప్పుడు ఏమి జరుగుతుందోననే ఆందోళన పెట్టుబడులపై ప్రభావం చూపిస్తోంది. ఐదేళ్ల తర్వాత ఏమి జరుగుతుందోననే ఆందోళన నేపథ్యంలో అమ్మకాలు, కొనుగోళ్లలో స్పీడ్ తగ్గింది.

## ఆర్ డి టి కోసం కదం తొక్కిన జనం

-మొదటిపేజీ తరువాయి




ఆర్.డి.టి సంస్థకు యఫ్.సి.ఆర్.ఎ ని పునరుద్ధరించాలని, "సేవ్ ఆర్.డి.టి" చేపట్టిన పాదయాత్రలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంట రామి రెడ్డి అనంతపురము పార్లమెంట్ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు బోరెడ్డి నరేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు పాదయాత్ర ర్యాలీ ని %ా% అనంతరం మీడియాతో చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ విన్సెంట్ ఫాథర్ గారు పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత సాధించాలని, గ్రామీణ ప్రాంతాలలో కనీస వసతుల ఏర్పాటుకు మంచి ఆలోచనతో ఆర్.డి.టి సంస్థను ఏర్పాటు చేసారని, వారు మాత్రమే కాకుండా వారి కుటుంబం మొత్తం అనంతపురము జిల్లా అభివృద్ధిలో ముందున్నారని కొనియాడారు. అటువంటి ఆర్.డి.టి కి యఫ్.సి.ఆర్.ఎ ని రెన్యువల్ చేయనందువల్ల, సంస్థ ద్వారా విద్య, వైద్యం, మంచి నీటి పథకాల నిర్వహణ కష్టతరం అవుతుందని, దీని ద్వారా జిల్లా అభివృద్ధికి ఆటంకం అని తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వం జిల్లాలో ఆర్.డి.టి సంస్థ చేసిన సేవలు గుర్తుపెట్టుకుని,యఫ్.సి.ఆర్.ఎ రూల్స్ సడలించి ఆర్.డి.టి సంస్థను, అనంతపురము జిల్లాను కాపాడే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని, ఈ పాదయాత్ర ద్వారా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలియజేసారు. అంతే కాకుండా జిల్లాలో పార్టీలకు అతీతంగా అందరు ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆర్.డి.టి సంస్థకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు వై.శివరామిరెడ్డి ఉరవకొండ మాజీ శాసనసభ సభ్యులు వై.విశ్వేశ్వర రెడ్డి గారు ,మాజీ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి, ఉమామహేశ్వర నాయుడు తిప్పే స్వామి మహాలక్ష్మి శ్రీనివాసులు నాయకులు, నియోజక వర్గ జెడ్.పి.టి.సి. లు, యం.పి.పి.లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ ఎవరో రాష్ట్రమంతా తెలుసు: షర్మిల

-మొదటిపేజీ తరువాయి

వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఎవరిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆమె పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి చురకలంటించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంటే, వాటిపై విపక్ష నేతగా పోరాడాల్సిన జగన్ పూర్తిగా విఫలమయ్యారని షర్మిల విమర్శించారు. "ఏడాది కాలంగా చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడుస్తుంటే, మళ్లీ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, పథకాలు అమలు చేయకుండా కాకమ్మ కథలు చెబుతుంటే, ప్రజల పక్షాన ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా, కూటమి హామీలపై గళం విప్పకుండా ఇంట్లో ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రతిపక్ష హోదా కోసం మారాం చేయడం కూడా వెన్నుపోటే" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. లిక్కర్ స్కాంకు మీరే ఆద్యులని కూటమి దర్యాప్తు చేస్తుంటే, ఆన్‌లైన్‌లో కాకుండా నగదు రూపంలో జరిగిన మద్యం అమ్మకాలపై అసెంబ్లీ సాక్షిగా విచారణకు సిద్ధమని చెప్పే దమ్ము లేకుండా నిరసనలు చేయడం "దొంగే... దొంగ దొంగ అని అరిచినట్లుంది" అని షర్మిల తప సోదరుడు జగన్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**చంద్రబాబు సర్కార్‌పై నిప్పులు**

ఇక, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను 'ఆంధ్రప్రదేశ్ ప్రజా వంచన దినం'గా షర్మిల అభివర్ణించారు. మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన రోజు ఇది అని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. "పునర్ నిర్మాణం పేరుతో సంవత్సరం పాటు కాలయాపన చేసి, రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామంటూ ప్రజల చెవుల్లో కాలీఫ్లవర్లు పెట్టారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా గాలికి వదిలేశారు. అప్పుల సాకు చూపి అభివృద్ధి కార్యక్రమాలను అటకెక్కించి, నిధులు లేవంటూ ప్రజా సంక్షేమానికి మంగళం పాడారు" అని షర్మిల విమర్శించారు. కరెంటు బిల్లుల మోత మోగిస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీల ప్రస్తావనే లేదని, ప్రత్యేక హోదా గురించి కేంద్రాన్ని అడిగే ధైర్యం కూడా చంద్రబాబుకు కొరవడిందని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుంటే నోరు మెదపడం లేదని, విశాఖ ఉక్కును కాపాడతామని హామీ ఇచ్చి, 4 వేల మంది కార్మికులను రోడ్డున పడేశారని ఆరోపించారు. వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపి ముస్లింలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు.

## మంత్రులు దూకుడు పెంచాలి..

-మొదటిపేజీ తరువాయి

వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు.

**క్యాబినెట్ నిర్ణయాలివే..**

సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం

వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం

రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం

కుప్పంలో రూ.8.22 కోట్లు వయబిలిటి గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం

సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు

248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం

వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం

పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం

మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలి.

## 'వెన్నుపోటు దినం' సక్సెస్‌పై వైఎస్ జగన్ ట్వీట్

-మొదటిపేజీ తరువాయి

ప్రజలను వెన్నుపోటు పొడిచారు. అందుకే ఈరోజు వెన్నుపోటు దినం కార్యక్రమానికి పిలుపునిచ్చాం. అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తీవ్ర ఆవేదన, కోపాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు.. మోసం చేస్తే మౌనంగా ఉండరనే శక్తివంతమైన సందేశాన్ని ప్రజలు ప్రభుత్వానికి ఇచ్చారు. బాధిత ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రజల న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుంది" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆద్వర్యంలో వెన్నుపోటు దినం సందర్భంగా వైసీపీ కార్యకర్తల భారీ ర్యాలీ

- వెన్నుపోటు దినోత్సవానికి బారీస్పందన
- అధిక సంఖ్యలో తమ నిరసనని వ్యక్తం చేసిన ప్రజలు
- చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన
- తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేత




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 04:** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు తో అనపర్తి లో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణరెడ్డి సారధ్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ అనపర్తి నియోజకవర్గ పరిశీలకులు రాజమండ్రి సిటీ మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాష్ రావు, అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వేలాదిగా విచ్చేసిన వైసీపీ శ్రేణులు ప్రజల భాగస్వామ్యంతో జ్వలించిన ఈ ఆందోళనతో అధికార ప్రభుత్వానికి గట్టి సందేశాన్ని పంపింది. సామాన్యుల నుంచి యువత వరకు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ నిరసన కార్యక్రమం, అనపర్తి రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచింది.వెన్నుపోటు దినం కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసిన అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు రాజమండ్రి సిటీ మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాష్ రావు, అనపర్తి వ్యవసాయశాఖ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,పీరారామచంద్రాపురం పార్టీ సీనియర్ నాయకులు కోనాల సాయి రామారెడ్డి, అనపర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సభ నిర్వహించి వచ్చిన అందరికి అభినందనలు తెలిపారు. అనంతరం అనపర్తి వైసిపి కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి దేవిచౌక్ మీదుగా అనపర్తి తహసిల్దార్ ఆఫీస్ వద్ద తహసిల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు. అనపర్తి దేవిచౌక్ వద్ద చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారనే కారణంగా వైసీపీ నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. చెవిలో పువ్వులు పెట్టుకుని ప్రజలను మోసం చేసిన టీడీపీ నాయకత్వంపై గట్టి వ్యతిరేకతను చాటారు. అనంతరం తహసిల్దార్ ఆఫీస్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు, డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# కదిరిలో భారీ ఎత్తున "వెన్నుపోటు దినం" నిరసన

- వైయస్సార్సీపి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ
- ప్రశ్నించే పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడుకి దాసోహం!
- రాష్ట్ర అభివృద్ధి వారికీ వద్దు, కూటమినేతల సొంత ఆర్థిక
-రెడ్ బుట్ రాజ్యాంగంపై ప్రత్యేక శ్రద్ధ
- ఏ ఒక్క హామీ అయిన అమలు చేసిన చరిత్ర మీకు ఉందా?
- కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ వెన్నపూస రవీంద్రారెడ్డి
- కదిరి ఎమ్మార్వో కి సూపర్ సెక్స్ హామీలు అమలు చేయాలని వినతి పత్రం





**అంకుశంన్యూస్ కదిరి జూన్ 4:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చినటువంటి వెన్నుపోటు నిరసన కార్యక్రమం కు కదిరి నియోజకవర్గం లో ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, ప్రజా వ్యతిరేకతను చాటి చెప్పారు వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి నేటికీ సంవత్సరకాలం పూర్తి అయినపట్టికి ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కూటమి నేతల జేబులు నింపుకొనే కార్యక్రమాన్ని చేపట్టిందని వికలాంగుల పింఛను నుంచి రైతన్నలకు అందించే రైతు సాయం వరకు,మహిళలకు ఫ్రీ బస్సు నుంచి తల్లికి వందనం వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చక కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి గెలిచిన తర్వాత పథకాలను అమలు చేయకుండా ప్రజల్ని "వెన్నుపోటు" పొడిచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక్క కూటమి ప్రభుత్వమేనని ఇలాంటి మోసపూరిత విధానానికి వ్యతిరేకంగా సత్యసాయి జిల్లా కదిరిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి భారీ ఎత్తున నాయకులు,కార్యకర్తలు,ప్రజలు స్వచ్ఛందంగా భారీ ర్యాలీగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడానికి నిరసనగా వెన్నుపోటు దినం సందర్భంగా %వీ=వా% కార్యాలయం చేరుకుని %వీ=వా% మురళీకృష్ణ గారికి కూటమి ప్రభుత్వ హామీలు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని వినతి పత్రం అందజేసిన వైఎస్ఆర్సీపీ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి ,హిందూపురం పార్లమెంట్ పలిశీలకులు రమేష్ రెడ్డి గారు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూల శ్రీనివాస్ రెడ్డి ,మాజీ శాసనసభ్యులు అత్తర్ చంద్ భాష కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగే పర్యావరణ సదస్సుకు అనంత మేయర్ వసీంకు అవకాశం



**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 4:** భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2025 జూన్ 5 (గురు వారం) ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో ఒక రోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ సదస్సులో పాల్గొనడానికి అనంతపురం మేయర్ వసీమ్ కు అవకాశం దక్కింది. గురువారం ఢిల్లీ లో జరిగే సదస్సులో మేయర్ వసీమ్ పాల్గొంటున్నారు. ప్రధానంగా ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్ మీద సదస్సు జరుగుతోంది. నగరాల్లో, పట్టణాల్లో నిర్వహణ లేని చెత్తాచెదారం వల్ల ఎదురయ్యే పర్యావరణ మరియు ప్రజారోగ్య సవాళ్లను పరిష్కరించాల్సిన తక్షణ చర్యలపై సదస్సులో పాల్గొని వివరించనున్నారు. సమాజంలోని అన్ని రంగాలలో స్థిరమైన అభివృద్ధి మరియు పర్యావరణ హితాన్ని కోరే పాలనను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం తో సదస్సు లో పలు తీర్మాణాలు చేయనున్నారు. దేశ వ్యాప్తంగా 130 నగరాల్లో అనంతపురం క్రియాశీల భాగస్వామ్యం ఉంది. Ncap నిధులతో అనంతపురం లో చేపట్టిన పనులు వాతావరణంలో కొంత మేరకు మార్పులకు అవకాశం ఏర్పడింది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ కోసం ఏర్పాట్లు చేపట్టాలి



- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 04 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోఈనెల 5వ తేదీన నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025 ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆత్మకూరు మండలం పంపనూరు వద్దనున్న నగరవనంలో ఈనెల 5వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం జిల్లా కార్యక్రమం కోసం ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. మంచి స్ఫూర్తితో ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టాలని, ప్లాంటేషన్ జిల్లాకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు కూడా ప్లాంటేషన్ చేపట్టాలని, 5వ తేదీ తర్వాత ప్రతిరోజు ఒక శాఖ తరపున నిర్వహించే ప్లాంటేషన్ కార్యక్రమంలో తాను పాల్గొనడం జరుగుతుందన్నారు. నగరం, పట్టణ ప్రాంతాల్లో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టడం జరుగుతోందని, మొక్కలు నాటిన తర్వాత వాటిని సంరక్షించేలా ఒక్కో మొక్కను ఒకరికి దత్తత ఇవ్వాలని, వారి చేత మొక్కలను సంరక్షిస్తానని ప్రతిజ్ఞ చేయించాలన్నారు. మొక్కలను నాటిన తర్వాత దానిని జియో ట్యాగ్ చేయాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025 కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

- ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ గురు ప్రభాకర్, డ్వామా పిడి సలీం భాష, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో రామసుబ్బయ్య, డిసిఓ అరుణకుమారి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ మునిప్రసాద్, నగరపాలక సంస్థ ఈఈ షాకీర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుర్రం మల్లేశ్వరమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన దారపనేని మిత్రబృందం



**కనిగిరి జూన్ 4 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం సట్టుమడుగు రాజకీయ సీనియర్ నాయకులు, దివంగత మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు కీర్తిశేషులు గుర్రం శేషయ్య సతీమణి గుర్రం మల్లేశ్వరమ్మకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ బుధవారం ఘనంగా నివాళులర్పించారు. కుమారులు గుర్రం రామ సుబ్బారావు, నరేంద్ర, నాగేశ్వరరావు, రమేష్, కుమార్తె, మనవరాళ్లు, మన వళ్లకు దారపనేని మనోధైర్యం కల్పించారు. విజయవాడ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి నారాయణ అండ్ బ్రదర్స్, దేవరపు నరసింహారావు, లహరి శంకర్, తిరివీధి హరికృష్ణ, కోండ్ల సూరి బాబు, పచ్చావా వెంకటేశ్వర్లు, గుర్రం గాంధీ, గోపి , నల్లూరి శ్రీనివాసులు,చిలంకూర్ మాజీ సర్పంచ్ యరశింగు ముసలయ్య, దాదిరెడ్డిపల్లి సర్పంచ్ బద్దిపూడి శారమ్మ మార్క్, నివాళులర్పించిన వారిలో ఉన్నారు. గుర్రం వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మల్లేశ్వరమ్మ అంతిమయాత్రలో భారీగా పాల్గొన్నారు.

## ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక దుకాణాలకు నిత్యావసర సరుకుల రవాణా సక్రమంగా జరగాలి

- : లేకపోతే సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం
- : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 04 :** ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక దుకాణాలకు నిత్యావసర సరుకుల రవాణా సక్రమంగా జరగాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం రాప్తాడు మండలంలోని పౌరసరఫరాల శాఖ ఎంఎల్ఎస్ పాయింట్ ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక దుకాణాలకు నిత్యావసర సరుకుల రవాణా నిర్ణీత సమయంలో జరగాలని లేకపోతే సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ లోని హమాలీలు సమయానుగుణంగా పనిచేయాలని, ఏదైనా నిర్లక్ష్యం వహిస్తే వారిని విధుల నుంచి తొలగించి కొత్తవారిని నియమించుకోవడం జరుగు -తుందన్నారు. హమాలీలు ప్రతిరోజు నిర్ణీత సమయంలో హాజరుకావాలని, అలాగే నిత్యావసర సరుకులు రవాణా ఎప్పటికప్పుడు వేగంగా జరగాలని ఆదేశించారు. అలాగే గోదాంలో ఉన్న నిత్యావసర సరుకులకు సంబంధించిన రిజిస్టర్ లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైయి డిఎం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడు దగ్గర సత్యప్రమాణం రుజువైన రోజుగా సెలబ్రేషన్స్ చేసుకున్న ఎమ్మెల్యే అనుచరులు

- జూన్ 4 వ తేదీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే గా గెలిచిన రోజుగా
- రాష్ట్రంలో కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన రోజుగా
- జగన్ విధ్వంసకర పరిపాలనకు తెరపడిన రోజుగా




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 04:** అనపర్తి నియోజకవర్గం లో దోపిడీ పాలనకు చరమ గీతం పాడిన రోజుగా నాడు ప్రతిపక్షంలో ఉండగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో సత్య ప్రమాణం చేసి తన నిజాయితీతో పాటు తన ప్రత్యర్థి, నాటి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి అవినీతిని తేటతెల్లం చేశారు. నల్లమిల్లి నిజాయితీని బలపరుస్తూ గత సంవత్సరం ఇదే రోజున ఆ లక్ష్మీ గణపతి స్వామి వారి ఆశీస్సులతో అనపర్తి నియోజకవర్గం ప్రజలు 20వేల పైచిలుకు మెజార్టీ ఇచ్చి నల్లమిల్లిని గెలిపించారు. నాటి అవినీతి ఎమ్మెల్యేని ఇంటికి పంపించారు. నల్లమిల్లి ఎమ్మెల్యేగా గెలిచి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈరోజు'సత్య ప్రమాణం రుజువైన రోజు'గా ప్రకటించి ఆ బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారికి కూటమి కార్యకర్తల ఆధ్వర్యంలో నల్లమిల్లి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మాండమైన విజయాన్ని అందించిన స్వామివారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగు మహిళలు,నాలుగు మండలాల నుంచి ఎన్ డి ఏ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వేగుళ్ళ లీలాకృష్ణ....

నీటి పారుదల వ్యవస్త ఆధునీకరణకు కృషి

రైతులకు అండగా ఉంటాం..



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 04:** రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ నూతన చైర్మన్ వేగుళ్ళ లీలా కృష్ణ స్పష్టం చేశారు. నీటిపారుదల వ్యవస్థ అభివృద్ధి, ఆధునీకరణ కోసం కృషి చేస్తానని చెప్పారు. విజయవాడ లోని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయంలో మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. తొలుత అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వహణాధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి ఆయన బాధ్యతలు స్వీకరించారు. మండపేట నియోజక వర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అక్కడికి చేరుకొని లీలా కృష్ణ కు అభినందనలు తెలిపారు. లీలా కృష్ణ సతీమణి వేగుళ్ళ అనిత తో కలిసి ఆయన కార్యాలయం లో అడుగు పెట్టారు. మంత్రి వాసం శెట్టి సుభాష్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, గుడివాడ ఎమ్మెల్యే వేనిగండ్ల రాము,జన సేన రాష్ట్ర నాయకుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. తనకు ఈ అవకాశం కల్పించిన జన సేన అధినేత పవన్ కల్యాణ్, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భారీ ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## సుపరిపాలన మొదలై ఏడాది, దుర్మార్గపు పాలన అంతమై ఏడాది అయిన సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ...



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 4:** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద సంక్రాంతిని తలపించే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు జడ్జిలుగా దుత్తలూరీ కమల బాలాజీ,దుత్తలూరి అనితా సారథి, రామ లాలిత్య ల పర్యవేక్షణలో జరిగాయి. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలు ప్రథమ బహుమతి 5000/- వేల రూపాయలు సునీతకి, ద్వితీయ బహుమతులు 2000/- వేల రూపాయలు నవ్య రెడ్డి, హనీలకు, తృతీయ బహుమతులు 1000/- రూపాయలు తేజస్విని,పద్మజ,మమత, లక్ష్మీదేవిలకు. అదేవిధంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సుపరిపాలన మొదలై ఏడాది పూర్తి చేసుకోవడం సంతోషకరమని ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అనేక విజయాలను సాధించడంతో పాటు రాష్ట్రానికి రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్ట్ వైజాగ్ స్టీల్ ప్లాంట్ తోపాటు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను సంవత్సర కాలంలోనే ప్రజలకి అందడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ రోజును వెన్నుపోటు దినంగా ప్రకటించడం దుర్మార్గమైన చర్యని ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించే ప్రభుత్వమని ఈ ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖ,సంతోషాలతో ఉన్నారని వచ్చే నాలుగు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఇప్పటికైనా ఆయన ప్రవర్తన మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో వారికి 11 సీట్లు పోయి 1 సీటుకు పరిమితం అవుతారని తెలియజేశారు.

## టీడీపీ పాలనతోస్వర్ణయుగానికి ఏడాది

అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో నేతల సంబరాలు




**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 4:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు చేపట్టిన వెన్నుపోటు దినంకి ధీటుగా..టీడీపీ నాయకులు స్వర్ణయుగానికి ఏడాది పూర్తి పేరుతో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జై చంద్రబాబు, జై లోకేష్, జై దగ్గుపాటి అంటూ నినాదాలు చేశారు. అలాగే కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ దుష్టపాలనకు చరమగీతం పాడిన రోజు ఇది అని.. ప్రజలకు ఒక రాక్షసుడి నుంచి విముక్తి కల్పించిన రోజు ఇది అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎంతో నమ్మకంతో 164స్థానాలతో విజయాన్ని అందించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వలనే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ ఏడాది కాలంలో ఎన్నో హామీలు నెరవేర్చిందన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటే చూసి ఓర్వలేక జగన్ రెడ్డి వెన్నుపోటు దినం అంటూ నాటకాలకు తెరలేపారన్నారు. ఇలాంటి వాటిని ప్రజలు నమ్మబోరని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రమణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి యువ నాయకుడు బోయపాటి అశోక్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దీన్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, మాజీ కార్పొరేటర్లు రాజారావు, రంగాచారి, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, మహిళా నాయకురాలు చరిత, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, చంద్రమౌళి, హేమంత్ గౌడ్, సుభాస్ చంద్రబోస్, సరిపూటి శ్రీకాంత్, దాడి మల్లికార్జున, ఓంకార్ రెడ్డి, ఈడిగ నాగభూషణం, నారాయణస్వామి యాదవ్, పవన్ కుమార్, డాక్టర్ హరి, గన్నె రఘు, తాటి మధు, బోయపాటి బాలప్ప, కరుణాకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 50రూపాయలతో బెంగళూరుకు రైలు ప్రయాణం





- అనంతపురం- బెంగళూరు రైలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- నూతన రైలులో ఎంపీ అంబికా, రైల్వే అధికారులతో కలసి ఎమ్మెల్యే సునీత ప్రయాణం
- రైలు మధ్యాహ్నం కాకుండా ఉదయం బయలుదేరితే బాగుంటుందన్న ఎమ్మెల్యే
- అలాగే విజయవాడ రైళ్లకు అదనపు భోగీలు కల్పించాలని విజ్ఞప్తి




**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 4:** ఇక నుంచి 50రూపాయలతో అనంతపురం నుంచి బెంగళూరుకు రైలు ప్రయాణం చేయవచ్చని.. ఇది ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం-బెంగళూరు రైలు ప్రారంభోత్సవంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రైల్వే శాఖ అధికారులు, జిల్లా టీడీపీ నాయకులు, మహిళలతో కలసి పాల్గొన్నారు. అనంతపురం నుంచి రైలు ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే సునీత వారితో కలసి అదే రైలులో ప్రసన్నాయపల్లి వరకు ప్రయాణించారు. ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ లో రాప్తాడు మండల నాయకులతో కలిసి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు ఘనంగా సన్మానం చేశారు. రైలులో ఉన్న ప్రయాణీకులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నేటితో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైందన్నారు. ఇంత మంచి రోజు.. మంచి కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు బెంగళూరుకు వెళ్లాలంటే బస్సుల మీద ఎక్కువగా ఆధారపడే వారని.. అంతే కాకుండా ఛార్జీల ధర ఎక్కువగా ఉండేదన్నారు. ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నా అందులో సీట్లు లేక ఇబ్బందులు పడ్డారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథిలు పార్లమెంట్ లో మాట్లాడి పుట్టపర్తి-బెంగళూరుకు మధ్య నడిచే రైలును అనంతపురం నుంచి బెంగళూరుకు నడిచేలా చేశారన్నారు. ఇందుకు జిల్లా ప్రజల తరుపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. కేవలం 50రూపాయలతోనే ఇక బెంగళూరుకు వెళ్లవచ్చన్నారు. ఈ రైలు కూలీలు, పేదలకు ఎంతో ఉపయోపగడుతుందన్నారు. అయితే ఈ రైలు మధ్యాహ్నం కాకుండా ఉదయం వేళ ప్రారంభిస్తే.. ఉద్యోగులు, ఉదయం పనులకు వెళ్లే వారికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అలాగే సాయంత్రం బెంగళూరు నుంచి బయలుదేరితే అక్కడి నుంచి వచ్చే వారికి కూడా బాగుంటుందన్నారు. మరోవైపు విజయవాడకు వెళ్లే రైళ్లు కూడా చాలా తక్కువగా ఉన్నాయని.. పిల్లల చదువులు, అమరావతికి వెళ్లే వారు సీట్లులేక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై ఎంపీలు చొరవ తీసుకుని విజయవాడకు మరో ప్రత్యేక రైలు కానీ లేదంటే ప్రస్తుతం నడుస్తున్న రైళ్లలో అదనపు బోగీలు ఏర్పాటు చేయాలని, కొండవీడును ప్రతిరోజూ నడిచేలా చూడాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు...

# తమ ఓటు హక్కుతో ఇచ్చిన ప్రజా తీర్పును అవమానిస్తున్న జగన్

- జూన్ 4న వెన్నుపోటు దినంగా ప్రకటించిన వైసీపీ
- రాష్ట్ర ప్రజలందరూ వెన్నుపోటు దారులా
- వెన్నుపోటు, గొడ్డలివేటు పేటెంట్ హక్కులు మీవే-ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 04:** మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూగత సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా తమ పవిత్రమైన ఓటును ఉపయోగించు కోవటంతో ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఓటు శాతం నమోదు అవ్వటం, అనంతరం ది.04-06-2024వ తేదీన జరిగిన ఓట్లు లెక్కింపులో ప్రజలంతా రాక్షస ప్రభుత్వాన్ని పాతిపెట్టి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన విషయం అందరికీ తెలిసిందేనని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. క్యాంపులో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజా తీర్పును గౌరవించకుండా జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంగా జగన్ రెడ్డి ప్రకటించటం సిగ్గుచేటు అన్నారు. అంటే జగన్ దృష్టిలో రాష్ట్ర ప్రజలందరూ వెన్నుపోటు దారులా అని సమాధానం చెప్పాలన్నారు. అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డే వెన్నుపోటు అంటూ ధర్నాలు చెయ్యడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బైరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ని హత్యచేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేసి బీసీలకు వెన్నుపోటు పొడవటంతోనే జగన్ కుటుంబం వెన్నుపోటుకు ఆధ్యులు అయ్యారన్నారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచింది ఎవరో వైసీపీ నాయకులు చెప్పాలన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డి కన్నా వెన్నుపోటు దారుడు ఎవ్వరూ ఉండరన్నారు. వెన్నుపోటు, గొడ్డలివేటు పేటెంట్ హక్కులు జగన్ రెడ్డివే నని ఎమ్మెల్యే అన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు నెరవేర్చిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది టిడిపి మాత్రమే మరొకటి లేదన్నారు. మొదటి నెలలోనే రూ.4వేలు పింఛన్ పెంచి అమలు చేశాం అన్నారు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టటం జరిగిందన్నారు. ఇప్పటికి రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు బాగుచేశాం అన్నారు. ఇది నిరంతరం ప్రక్రియ అని గత ప్రభుత్వంలా వదిలెయ్యం అన్నారు. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు విడుదల చేశాం అన్నారు. కూటమి ప్రభుత్వంలో రూ.990 కోట్లు పంచాయతీలకు కేటాయింపు. రూ.4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం అన్నారు. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించటం జరిగిందన్నారు. 2025-26 బడ్జెట్ లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించాం అన్నారు. సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే వేగుళ్ళ పేర్కొన్నారు. జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధి-సంక్షేమాన్ని నిలబెట్టుకోవల్సిన భాద్యత కూటమి నాయకులు, కార్యకర్తలపై ఉందని ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ అన్నారు.

# ప్రజలను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు





- కూటమి ప్రభుత్వం ఇచ్చిన 147 హామీలు ఏమయ్యాయి
- అధికారంలోకి వచ్చి ఏడాది అయినా ఒక్క పథకం అమలు చేయలేదు
- మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- వెన్నుపోటు దినం - ప్రజలకు హామీలిచ్చి వాటిని గాలికొదిలేసి - చంద్రబాబు చేసిన మోసాలు, ఆరాచకాలు, అన్యాయాలపై వై.యస్.ఆర్.సీ.పీ "నిరసన కార్యక్రమ ర్యాలీ !




**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 4:** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆచరణ కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి ఏడాది అయినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలమయ్యారని అందుకే నిరసన వ్యక్తం చేస్తున్నామని ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు 147 హామీలు, సూపర్ - 6 పథకాలు ఇస్తానని ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఒక్క పథకం కూడా అమలు చేయకుండా మోసం చేసి వెన్నుపోటు పొడిచిందని వెంకటరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి పాలనను నిలదీస్తూ, వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నేడు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి ధర్మవరం పట్టణంలో కేతిరెడ్డి గారి కార్యాలయం నుండి కళాజ్యోతి సర్కిల్ మీదుగా PRT సర్కిల్ వరకు వెళ్లి తిరిగి RDO కార్యాలయం వరకు వెన్నుపోటు దినోత్సవ నిరసన ర్యాలీలి చేసి అనంతరం బహిరంగ సమావేశంలో కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను అబద్ధపు హామీలను ప్రశ్నించిన కేతిరెడ్డి. వెంకటరామిరెడ్డి నిలదీశారుఒక ఏడాది కావస్తున్న ప్రజలకు నిరాశ తప్ప మిగిల్చింది ఏమీ లేదని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి విమర్శించారు. ఈ నిరసన లోవై సి పి అధికార ప్రతినిధి గుర్రం శ్రీ నివాస రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చందమూరి నారాయణ రెడ్డి, రమేష్, కత్తే పెద్దన్న, మాజీ మున్సిపల్ వైస్ మాసపల్లి సాయి కుమార్ దేవరకొండ రమేష్,తదితరులు పాల్గొన్నారు